న్యాయపతి

అదే చోటు, అదే రంగు కారు, అదే చెట్టుని 'ఢీ' కొని పచ్చడయింది. డ్రైవరుకి దెబ్బలుతగిలి స్పృహ తప్పి వీల్ మీద వాలిపోయి ఉన్నాడు. డ్రైవరు పక్కన కూర్చున్న వ్యక్తి వెంటనే చని పోయాడు.

ఇది మూడవ ఏక్సిడెంట్. మూడూ ఫియెట్ కారులే. మూడూ గులాబీ రంగు కారులే. మూడు అదే చెట్టుకి 'ఢీ' కొన్నాయి. ఇంతకుముందు జరిగిన రెండు ఏక్సిడెంట్లలో ఒక్కరూ మిగల లేదు.

బరంపురం నుండి భువనేశ్వర్ వెళ్ళే గ్రాండ్ ట్రంక్ రోడ్డు కళ్ళికోట గ్రామం మీదుగా పోతుంది. కళ్ళికోట ఇంకా పది మైళ్ళు దూరం ఉందనగా రోడ్డుకి కుడి వైపున చిన్న పర్వత పంక్తులు కనబడతాయి. వాటిలో అన్నిటి కన్న చిన్న పర్వతానికి 'చిన్నమ్మ కొండ' అంటారు. ఆ కొండ మీద 'చిన్నమ్మ' అనే అమ్మవారు ఉందట. ఆ కొండ మీదికి చిన్న కంకర రోడ్డు ఉండేది. అదే ఇప్పుడు పెద్ద ఘాట్ రోడ్డు అయింది.

కళ్ళికోటతో పనిలేని కారులు, లారీలు, ఎక్స్ ప్రెస్ బస్సులు ఈ ఘాట్ రోడ్డు మీదగా వెళ్ళి పోతాయి—ఎనిమిది మైళ్ళు, ఒక లీటరు పెట్రోలు కలిసి వస్తుందని.

ఘాట్ రోడ్డు ఎక్కి అటువైపు తిన్నగాదిగిన తరవాత రోడ్డు ఎడమవైపు మలుపు తిరుగుతుంది. రోడ్డుకి ఇరువైపులా చెట్లు దట్టంగా పెరిగి ఉన్నాయి. కుడివైపు రోడ్డుని ఆనుకొని పెద్ద మర్రిచెట్టు ఉంది. మర్రిచెట్టు కిపదిగజాలదూరంలో ఒక పాత పెంకుటిల్లు ఉంది. పెంకులు ఎప్పుడో ఎగిరిపోయాయి. గోడలు పగిలి ఎప్పుడు నేల కొరుగుతాయో అన్నట్లు ఉన్నాయి. ఆ గోడల మీద ఉన్న రెండు పుచ్చు దూలాలు గోడ లతో సహా పడడానికి సిద్ధంగా ఉన్నాయి. క్రింద గచ్చు మాత్రం మన్నుగా ఉంది.

అక్కడికి మరో ఇరవై గజాల దూరంలో చిలక సరస్సు మహాసముద్రంలా కనబడుతుంది.

రోడ్డుకి ఎడమవైపు ఇరవై గజాల దూరం దాకా చెట్లు దట్టంగా పెరిగి ఉన్నాయి. తరవాత పాతిక గడ్డి పాకలను చూడవచ్చు. ఆ పాకల మొత్తం జనాభా ఆరవై దాకా ఉండవచ్చు. ఇంకా అటు వైపు పచ్చని పొలాలు.

మర్రిచెట్టు దాటుకొని రోడ్డు మీదగా నలభై గజాలు ముందుకి పోతే రోడ్డుకి రెండువైపులా మరో రెండు రోడ్లు కనబడతాయి. ఎడమవైపు రోడ్డు కళ్ళికోట వూరు మీద నుండి వచ్చే జి. టి. రోడ్డు కుడివైపు రోడ్డు చిలకసరస్సు ఒడ్డు నున్న గెస్ట్ హౌస్‌కి దారి తీస్తుంది.

వూళ్ళం ఆ బంగళా కళ్ళికోట జమీందారుగారి ఎండాకాలపు విశ్రాంతి భవనం. ఇప్పుడది గవర్నమెంటు వారి గెస్ట్ హౌసు.

మూడుగదులు. ప్రతి గదికి ఎటాచ్‌బాత్‌రూం. ముందు పెద్ద వరండా, చుట్టూ పచ్చని లాన్ కలిగి ఆ గెస్ట్ హౌస్ ఎంతో అందంగా కనబడుతుంది. ఎండాకాలంలో తప్ప మిగతా రోజులలో ఒక్క వాచ్ మన్ తప్ప మరొక మనిషి అక్కడ ఉండటం అరుదు.

సాయంత్రం అయిదు గంటలు కావస్తోంది. ఇన్‌స్పెక్టర్ రామారావు గెస్ట్ హౌస్ లాన్‌లో కూర్చుని సిగరెట్టు వెలిగించాడు. సూర్యుడు అస్త మించడానికి ఇంకా చాలాకాలం ఉంది. చిన్నచిన్న తెప్పలమీద గోచిలు బిగించి జాలరులు చిలక సరస్సులో చేపలు పట్టడం, కొంగలు నీటిపైన ఎగిరి ఎగిరి తటాలున నీటి మీదుగా వచ్చి చేపను ముక్కుతో పట్టుకొని ఎగిరి పోవడం ఆ లాన్‌లో కూర్చుని చూస్తున్నాడు రామారావు.

రామారావుకి 40 ఏళ్ళు ఉంటాయి. దృఢంగా ఉంటాడు. నల్లటి మీసాలు, పోలీసు ఉద్యో



గానికి కావలసిన గుండె ధైర్యం ఉంది. దెయ్యాలు భూతాలంటే అసలు నమ్మడు. ఎన్నోరాత్రులు నక్సలైటుల కోసం అడవులలో తిరిగేడు. ఎప్పుడు ఎవరికీ భయపడలేదు. అందుకే ఆ నిర్మానుష్యమైన ప్రదేశంలో మూడు రోజులై నిర్భయంగా, హాయిగా ఉంటున్నాడు.

ఇంతలో ఒక జీపు వచ్చి లాన్ ముందు ఆగింది. ఒక వ్యక్తి సూట్‌కేసుతో దిగాడు. అతని దుస్తులు చూస్తుంటే ఇండియన్ నేవీలో పని చేసే ఆఫీసర్ అని చెప్పకనే తెలుస్తుంది. సన్నగా పొడవుగా ఉన్నాడు. తెల్లటి పేంటు, తెల్లని షర్ట్, తెల్లని బెల్టు, తెల్లని షూస్, తలమీద బ్లాక్ బెరెట్ ధరించి చూడనుబ్బటంగా ఉన్నాడు. సుమారుగా ఉండవచ్చు వయస్సు.

"ఐయామ్ లెఫ్టినెంట్ శేఖర్" అని లోనికి వస్తూ పరిచయం చేసుకున్నాడు శేఖర్.

"ఐయామ్ రామారావు" అంటూ లేచి షేక్ హేండ్ ఇచ్చాడు.

"నా పేరున గెస్ట్‌హౌస్‌లో ఒక రూం రిజర్వు చేయబడింది. భువనేశ్వర్ ఎన్.సి.సి డైరెక్టర్ తెలియజేశారు" కుర్చీలో కూర్చుంటూ అడిగాడు శేఖర్.

వాచ్‌మన్ గోపిని పిలిచి అడిగేడు రామారావు.

"అవునుసార్, నిన్ననే రిజిస్టరు చేసుకున్నారు" అని రూం తెరవడానికి వెళ్ళిపోయాడు గోపి.

"మీరు ఎన్ని రోజులై ఇక్కడ ఉంటున్నారు?" శేఖర్ ప్రశ్నించేడు.

"అబ్బే! వచ్చి మూడురోజులైంది. కోరాపుట్ నుండి బదిలీ అయి మూడు రోజుల క్రితమే కళ్ళకోట పోలీస్ స్టేషన్‌లో జాయిన్ అయినాను. ఇలై నెలలో స్కూల్స్ తెరచి తరవాత భార్య, పిల్లల్ని తీసుకొని రావచ్చునని ఒక్కడ్నే వచ్చాను. ఇక్కడ గవర్నమెంట్ క్వార్టర్స్ లేవు కనుక ఇల్లు అద్దెకు తీసుకోవాలి. అంతవరకు గెస్ట్ హౌస్ శరణం" అని చిన్న ఉపోద్ఘాతం ఇచ్చేడు రామారావు.

ఇంతలో గోపి వచ్చి శేఖర్ సూట్‌కేస్ తీసుకొని రూంలోకి వెళ్ళిపోయాడు.

"ఎక్స్‌క్యూస్ మి, సార్! ఒక గంటలో రిఫ్రెష్ అయి వస్తాను" అంటూ శేఖర్ రూంలోకి దారి తీసేడు.

తన నివాస ప్రదేశంలో ఒక స్నేహితుడు దొరికినందుకు రామారావు సంతోషించాడు.

సరిగా గంటతరవాత శేఖర్ పైజామా, లాల్చీ ధరించి చేతిలో ఒక విస్కీబాటిల్‌తో ప్రత్యక్షమయినాడు —

"మీరు డ్రింక్స్ తీసుకుంటారా?" కుర్చీలో కూర్చుంటూ అడిగాడు శేఖర్,

"ఫరవాలేదు" కొంచెం ఇబ్బందిగా జవాబు ఇచ్చాడు రామారావు.

గోపి రెండు గ్లాసులు, ఒక మగ్ నిండా నీరు టేబిల్ మీద ఉంచి వెళ్ళాడు.

రామారావు శేఖర్‌తో స్నేహం విస్కీ మొదటి పెగ్‌తో ప్రారంభమైంది.



"మీరేంటి మీరాత వచ్చారు?" కొంచెం పోలీసు బ్రోదాలోనే ప్రశ్నించేడు రామారావు.

"నేను ప్రస్తుతం మినిస్ట్రీ ఆఫ్ కిరాన్స్‌కి ఎటాచ్ అయి ఉన్నాను. చిలక సరస్సు తీరాన ఏది ఎకరాల ఖాళీ స్థలం ఉంది. అక్కడ 'బయన్ ప్రెయినింగ్ స్కూల్' స్థాపించడానికి ఎంతమేరకు వీలవుతుందో సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలి. నేను, ఒక సివిలియన్ ఆఫీసర్, ఇద్దరు ఇంజనీర్లు, మరిద్దరు కలసి కారులో ఢిల్లీ నుండి కటకం దాకా వచ్చాం. కటకంలో కారు బ్రేకులు ఇచ్చింది. అక్కడ కారు గారేజిలో ఇచ్చాను. మూడు రోజుల తరవాత బాగు చేసి ఇస్తామన్నారు. రాత్రిలో భువనేశ్వర్ వచ్చాం. ఎన్. సి. సి. డైరెక్టర్‌ను కలిశాం. అతను మాకు అక్కడ ప్రత్యేకంగా ఒక బంగళాని ఏర్పాటు చేశాడు.

మా క్రింద రెండు జీపులు ఉంచాడు. పని మధ్యలో విశ్రాంతి తీసుకోడానికి గెస్ట్‌హౌస్‌లో నాపేరు ఒక రూమ్ రిజర్వ్ చేశాడు. నాకు ఏకాంతంగా ఉండాలనిపించింది. అందుకే తిన్నగా ఇక్కడికి వచ్చేశాను" అని తను వచ్చిన పని గూర్చి క్లుప్తంగా చెప్పాడు శేఖర్.

"అయితే ఒక వారం రోజులుంటారనుకుంటాను" అడిగేడు రామారావు.

"ఖాళీస్థలం ఎంత ఏరియా ఉందో సమంగా తెలుసుకోవాలి. సరస్సులో ఎక్కడ ఎంత లోతు ఉందో నౌకలు రావడానికి వీలవుతుందో లేదో తెలుసుకోవాలి. ఎక్కడ బిల్డింగ్స్, ఎక్కడ పెరేడ్ గ్రౌండ్, ఎక్కడ స్విమింగ్‌పూల్, ఎక్కడ బోట్ జెట్టీ ఉండాలో ప్లాన్ వ్రాయాలి. అన్నీ అయ్యే సరికి బహుశ పది పాతికరోజులు కావచ్చు".

ఇలా ఇద్దరూ మాట్లాడుకుంటూ నాలుగు గ్లాసులూ ఖాళీ చేశారు. గోపి తెచ్చిన భోజనం చేసి ఎవరి రూములకు వారు వెళ్ళిపోయారు.

మరునాడు పది గంటలకు రామారావు జీపులో కళ్ళికోట వెళ్ళిపోయాడు. శేఖర్ తన జీపులో సైటు మీదకు వెళ్ళిపోయాడు. అక్కడికి భువనేశ్వర్ నుండి మిగతా ఐదుగురు వచ్చారు. ఎవరి పనుల్లో వారు నిమగ్నులైనారు.

సాయంత్రం అయిదు గంటలకు శేఖర్ తిరిగి గెస్ట్‌హౌస్‌లోకూర్చున్నాడు. ఇంకా రామారావు రాలేదు. అలా తిరిగి వద్దామని బయలుదేరాడు.

మర్రిచెట్టు దాటి ఘాట్ రోడ్డు వైపు వెళ్ళన్నాడు. ఇంతలో కిలకిల నవ్వులు వినబడ్డాయి. ఎదురుచేతి ప్రక్క నుండి ఆరుగురు మహిళలు, బహుశ చిలకలో స్నానం చేసి గాబోలు రోడ్డు మీదికి వస్తున్నారు. అందులో ఒక అమ్మాయికి 18 ఏండ్లు ఉండవచ్చు. శేఖర్‌ను చూసి ఒక్క నిముషం ఆగిపోయింది. శేఖర్ కూడా ఆమె వైపే చూస్తూ ఆగిపోయాడు. ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి. ఇద్దరి మనస్సులు కలిసి పోయినాయి. ఇంతలో ఆ అమ్మాయి తేరుకొని వడివడిగా నడిచి రోడ్డు దాటేసింది. రోడ్డు దాటి వెనక్కి తిరిగి చూసింది. శేఖర్ ధైర్యం చేసి రమ్మని చేతితో సైగ్న చేశాడు. అమ్మాయి 'రేపు' అనే భావం వచ్చేటట్లు కుడిచేతి చూపుడు వేలు గిరగిరా తిప్పింది.

శేఖర్ తన కళ్ళని తానే నమ్మలేక పోయినాడు.

మరునాడు సాయంత్రం అదే సమయానికి శేఖర్ చెట్టు దగ్గర వేచియున్నాడు.

ఇంతలో ఆ అమ్మాయి ఎడంచేతిలో ఇత్తడి చెంబుతో ప్రత్యక్షమైంది. కుడిచెయ్యికి తెల్లటి బేండేజు ఉంది. తన వైపే వస్తుంది. శేఖర్ గుండెలు వడిగా కొట్టుకుంటున్నాయి.

తెల్లగా మర్రిచెట్టు వెనక్కి జారుకున్నాడు. ఆమె ఎక్కడికి వచ్చింది.

తెల్లటిచీర — లోన జాకెట్టు లేదు. తెల్లటి విరబోసిన జుట్టు, వెడల్పాటి కళ్ళు, పచ్చటి శరీర ఛాయ సాంపైన అవయవాలతో ఎంతో అందంగా ఉంది.

"నీ పేరు?" ధైర్యం తెచ్చుకుని అడిగాడు శేఖర్.

"శశి" సిగ్గుపడుతూ జవాబు ఇచ్చింది.

"చేతికి ఆ బేండేజు ఏమిటి?" శేఖర్ ప్రశ్న.

"నిన్న నీ వైపు తిరిగి తిరిగి చూస్తూ గోతిలో కాలు వేసి పడిపోయాను. రాత్రంతా కుడి చెయ్యి బాధతో నిద్రపోలేదు. ప్రొద్దుట కళ్ళికోట హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళారు. చెయ్యి విరిగిందని ఏదో తెల్లగా పూసి కట్టేడు డాక్టరు, చెయ్యి కిందికి జారకుండా మెడలో వేశాడు." తెల్లని గుడ్డను చూపిస్తూ అంది శశి.

ఇద్దరూ పెంకులు లేని ఇంట్లోకి నడిచేరు. నున్నటి గచ్చును ఆకులతో దులిపి కూర్చున్నారు.

"పల్లెటూర్లలో కూడా ఇంత తెలివైన వారు అందమైన వారుంటారనుకోలేదు" ఆమె తల నిమురుతూ అన్నాడు.

"అంత అందంగా ఉన్నానా?"

"చెప్పమంటావా?"

"ఉ"

ఆమెను దగ్గరకు తీసుకొని మృదువుగా ఆమె తేత బుగ్గల మీద ముద్దు పెట్టుకున్నాడు.

"నేనంటే నీ కిష్టమేనా?" సిగ్గు పడుతూ అడిగింది.

"నిన్న నిన్ను చూసిన దగ్గర నుండి నా మనసు నీదైపోయింది. ఎప్పుడు సాయంత్రమవుతుందా నిన్ను తిరిగి చూస్తానా. అని ప్రతి క్షణము నా హృదయం ఆరాటంతో పరితపించింది. నేను నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను" అని ఆమెను గట్టిగా కౌగలించుకున్నాడు.

ఆమె అతని మొహంలోకి చూసింది. ఆమె పెదవులపై ముద్దు పెట్టుకున్నాడు. ఆమె పమిట జారింది. అతని చేతులు వణుకుతూ తాకాయి. ఆమె మైకంతో క్రింద వాలింది. అతను మైకంతో మీదకు లేచాడు. ఇద్దరికి మైకం కమ్మింది. దేహాలు వేడెక్కి కలిశాయి. సూర్యుడు సిగ్గుపడి కొండల వెనక్కి జారుకున్నాడు. చిలక సరస్సు మీదుగా వస్తున్న చల్లని గాలికి వారి దేహాలు చల్లబడ్డాయి. ఇద్దరూ లేచారు.

"చీకటి కావస్తుంది నే వెళ్ళాను" చీర సర్దుకుంటూ అందామె.

"రేపు ఈ వేళకు వస్తావు కదు." అడిగాడు శేఖర్.

"తప్పకుండా వస్తాను. మరి నీవో?"

"నీ కోసమే ఆ మర్రిచెట్టు దగ్గర ఎదురు చూస్తూ ఉంటాను."

ఇద్దరూ రోడ్డు దాటి వచ్చారు.

ఆమె రోడ్డు దాటి చెట్లలో చెంబుతో సహా మాయమయింది.

అలా రెండురోజులు గడిచిపోయాయి.

ఆరోజు రాత్రి యధా ప్రకారం రామారావు, శేఖర్ డ్రింక్సు తీసుకుంటున్నారు.

"నేను రేపు కొరాపుట్ వెళ్ళాలి" రామారావు చెప్పాడు.

"ఏం?" సిప్‌చేస్తూ అడిగాడు శేఖర్.

"ఇంతకుముందు జరిగిన కొన్ని కేసులలో అక్కడ కోర్టులో సాక్ష్యమివ్వాలి. పిల్లల్ని కూడా

1980 ఫిబ్రవరి 23, 24 తేదీలలో

6 వ తరగతిలోనికి ప్రవేశ పరీక్షలు జరుగును.

సైనిక స్కూలు; కోరుకొండ (A. P.)

బాలుర వయస్సు 1980 జూలై 1 వ తేదీ నాటికి 10—12 సం. మధ్య నుండవలెను. డిఫెన్సులోని, ఎక్సు సర్వీసు వుద్యోగుల, సర్వీసు వుద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులముల వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కలవు.

కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించి, చక్కటి హాస్టలు వసతితో పై పరీక్షకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారత దేశము నందలి ప్రప్రథమ విద్యాసంస్థ.

శ్రీ విద్యావిహార్

ఫోన్. 22184

"ఆదర్శ గురుకుల విద్యాసంస్థ"

లలితానందనగర్, రింగురోడ్డు, గుంటూరు-6

ప్రతి సంవత్సరము అత్యుత్తమ ఫలితాలకు, సైనిక స్కూలులో చదువు వందలాది మా విద్యార్థులే మీకు నిదర్శనము. ఇంకనూ ఇతర కోర్సులు, నర్సరీనుండి మెట్రిక్ వరకు కలవు.

SAVITA

ఇట్టేమాయం!

నోట్లోకరిగిపోయేమధురమైన గులాబ్ జామ్‌లు!



ఆర్కే

ఇన్‌స్టంట్ జామూన్ మిక్స్

ఇన్‌స్టంట్ వడై మిక్స్, ఇడ్లీ మిక్స్

మరియు రోస్ మిక్స్

ORKAY INSTANT JAMOON MIX

శ్రీ రామకృష్ణ డయిరీ

179, పేష్వా పురం,

బెంగుళూర్ 560 004

టెలిఫోన్: [illegible]

చూసి రావచ్చు."

"కోర్టు, పిల్లలు అని భార్య దగ్గరకు పోతున్నా రన్నమాట" జోక్ విసిరేడు శేఖర్.

"ఇంతకీ మీకు పెండ్లి అయిందా?" ధోరణి మారుస్తూ అడిగాడు రామారావు.

"ఇంకా లేదు. ఇక్కడ పిల్లనే చేసుకుందామను కుంటున్నాను."

"ఇక్కడ పిల్లా?" ఆశ్చర్యంగా అడిగాడు రామారావు.

జరిగిన విషయాలన్నీ పూస గ్రుచ్చినట్లు చెప్పాడు శేఖర్.

"అయితే మీరు ప్రొద్దుట నుండి చీకటి పడిన దాకా బిజీగా ఉంటున్నారన్నమాట." జోక్ కట్ చేశాననుకున్నాడు రామారావు.

"మీరు పోలీసు శాఖలో పని చేస్తూ ఈ కేసు నేన చెప్పిందాకా పట్టలేక పోయినారే." కొంటెగా అన్నాడు శేఖర్.

"కేసు బాగా ముదిరితే గాని మేము పరిశో ధించం" మరో జోక్ విసిరా ననుకున్నాడ రామారావు.

గాలుగో గ్లాస్ ఖాళీ అవటంతో ఇద్దరూ భోజనం చేసి లేచి పోయినారు.

మరునాడు ప్రొద్దుట ఆరు గంటలకే రామా రావు కొరాపూట్ వెళ్ళిపోయినాడు.

శేఖర్ ఏడు గంటల కల్లా రెడీ అయి జీపులో భువనేశ్వర్ వెళ్ళి, అక్కడ జీపు ఎన్..సి.సి. డైరెక్ట రేట్‌లో ఇచ్చి వేసి, కటకం టాక్సీలో వెళ్ళి తన కారులో తిరిగి సైటుకి వచ్చాడు.

ఆరోజు సాయంత్రం మర్రి చెట్టుదగ్గర కారులో కూర్చుని ఎదురు చూస్తున్నాడు. ఆమె వచ్చింది.

"శశి! ఇలారా" అంటూ ఎడమవైపు డోర్ తెరిచాడు.

శశి పరుగున వచ్చి అతని పక్కన కూర్చు న్నది.

"ఈ కారు ఎంత బావుంది. నీదేనా?"

"నాది కాదు మనది" అన్నాడు శేఖర్.

కారు స్టార్ట్ చేశాడు. ఫూట్ రోడ్ మీదకి పోనిచ్చాడు.

"దగ్గరగా రా" ఆమె బెండేజు చెయ్యి పట్టు అన్నాడు.

"ఆ చెయ్యి ముట్టుకోకు. నలభై రోజులదాకా ఆ చెయ్యి ఎవ్వరు ముట్ట కూడదని డాక్టర్ చెప్పాడు" అమాయకంగా అంది.

ఆమె భుజం మీద ఎడం చెయ్యి వేసి దగ్గరకు లాక్కున్నాడు.

"రెండుచేతులూ ఉపయోగించు" అందామె.

శేఖర్ రెండు చేతులతో ఆమెను కౌగిలించు కున్నాడు.

"రెండు చేతులు ఆ చక్రం మీద వేయుమని కానీ నామీద కాదు" నవ్వుతూ అంది శశి.

కొంతసేపు మౌనంగా ఉండిపోయారు.

"నన్ను పెళ్ళి చేసుకుంటావా?" జాలిగా అడి గింది శశి.

"పిచ్చిదానా! ఇన్నీ జరిగేక పెళ్ళి చేసుకోకుండా ఎలా ఉండగలను."

"అయితే ఎప్పుడు?"

"నెల తోపలే—ఇక్కడ పని పూర్తి చేసుకొని మా వూరు వెళ్ళి మా అమ్మతో చెప్పి నిన్ను తీసుకొని వెళ్ళిపోతాను."

సంతృప్తిగా నిట్టూర్పు విడిచింది శశి. అతని ఒంట్లో వాలిపోయింది. కారు ఆపాడు ఆమెను కౌగలించుకున్నాడు.

"శశీ నీవు ఎప్పటికి నా దానివే" అని ఆమె మీద ఒరిగిపోయాడు.

అయిదు నిముషాల తరవాత కారు తిరిగి స్టార్ట్ చేశాడు." పోదామా" అడిగేడు శేఖర్.

"అదిగో ఆ కనబడే చెట్టు దగ్గరకు పదండి. ఆ చెట్టు తొర్రలో 'చిన్నమ్మ' అనే అమ్మవారు ఉంది. చాలా సత్యమట" అంది.

కారు చెట్టు దగ్గర ఆపాడు.

ఇద్దరు కారు దిగారు.

చెట్టు తొర్రలో ఒక రాతి విగ్రహం ఉంది. ఎర్రగా సింధూరం పూసి ఉంది. వెండి కళ్ళు అమర్చబడి ఉన్నాయి. రోజూ ఎవరు పూజ చేస్తున్నారో గానీ ఎర్రటి మందారపు పువ్వులు ఆ రాతి విగ్రహం చుట్టూ ఉన్నాయి.

ఇద్దరూ అమ్మవారిని పూజించారు.

"శశీ! ఈ అమ్మ వారు సత్యమయితే నెలరోజులలో మన పెళ్ళి జరగాలి. లేకపోతే మరి నాకు ఈ జన్మలో పెళ్ళి కాదు."

శశి అతని నోరు మూసేసింది.

కారు తిరిగి మర్రిచెట్టు దగ్గరకు వచ్చింది.

"నీకు చెప్పడం మరచిపోయాను. నేను రెండు రోజుల దాకా నీకు కనబడను. మా పెద్ద నాన్న కూతురుకి రేపు రాత్రి 'ధనూరా' లో పెళ్ళి. మేము పొద్దుటే వెళ్తున్నాం. తిరిగి ఎల్లుండిరాత్రికి వచ్చేస్తాము" అంది శశి.

"శశీ! నిన్ను వదిలి ఒక్క రోజు కూడా ఉండలేక పోతున్నాను. చెయ్యి నొప్పిగా ఉంది 'రాను' అని మీ నాన్నతో చెప్పకూడదు?" అన్నాడు శేఖర్.

"ఒక రెండురోజులేగా" అని అతని బుగ్గ మీద వేలితో కొట్టి కారు దిగి గుబుర్లలోకి వెళ్ళిపోయింది.

ఆ రోజు రాత్రి శేఖర్ ఒక్కడే లాన్‌లో కూర్చుని డ్రింక్స్ తీసుకుంటున్నాడు. రామారావు లేడు. శశి రెండు రోజుల దాకా కనబడదు. బయట చిమ్మని చీకటి. మనస్సు కూడ చీకటితో నిండి ఉంది. ఎన్ని గ్లాసులు ఖాళీ చేసేడో గానీ, గోపి భోజనం తెచ్చి టేబిల్ మీద పెట్టేందాక తాగుతూనే ఉన్నాడు.

బాగా తెల్లవారిన తరవాత లేచాడు. వరండాలో కుర్చీ మీద కూర్చుని సిగరెట్టు తాగుతున్నాడు. ఆ రోజు ఎంతో వెలితిగా ఉంది అతనికి.

"టెలిగ్రాం సార్" కళ్ళికోట టెలిగ్రాఫు బంట్రోతు గొంతుక.

శేఖర్ ఎడ్రస్‌కే వచ్చింది. సంతకం చేసి టెలిగ్రాం పుచ్చుకున్నాడు. గోపి కూడా అక్కడికి వచ్చాడు.

టెలిగ్రాం చదువుతూ ఉంటే శేఖర్ మొహంలో అలజడి స్పష్టంగా కనబడింది గోపికి.

"అంతా బాగున్నారా సార్" గోపి ఆందోళనగా అడిగాడు.

"నన్ను విశాఖపట్నం ఐ. ఎన్. ఎస్. సర్కార్స్‌లో వెంటనే రిపోర్టు చేయమని ఆర్డరు— ఈ సంగతి రామారావు గారికి చెప్పు" అని శేఖర్ లోనికి వెళ్ళిపోయాడు.

సైట్‌కి వెళ్ళి తనతో వచ్చిన వారితో కలసి విశాఖపట్టణం కారులో బయలుదేరాడు శేఖర్.

మర్రిచెట్టు దగ్గర కారు ఆపాడు. ఒక్క నిమిషం గత మూడు రోజులలో జరిగిన సంఘటనలు గర్తుకు తెచ్చుకున్నాడు. ఒక నిట్టూర్పు విడిచి కారుని వదిలేడు. ఫ్లాట్‌రోడ్డు దాటి అటు వైపు వాయువైంది కారు.

శేఖర్ వెళ్ళిన రెండు రోజులకి రామారావు వచ్చాడు. విషయం తెలుసుకున్నాడు. మరో పదిహేను రోజులు అక్కడే ఉండి తరవాత కళ్ళికోటలో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని భార్య పిల్లల్ని తెచ్చుకున్నాడు.

* * *

రామారావు భోజనం చేసి వీధి అరుగుమీద సిగరెట్టు కాలుస్తూ ఈజీ చేరులో కూర్చున్నాడు. అతని ఆలోచనలు భంగపరుస్తూ పోలీసు వెంకటస్వామి గబగబా వచ్చి కుడికాలుతో గచ్చు పగిలేటట్టు భూమి మీద కొట్టి సెల్యూట్ చేశాడు.

"ఏమిటి?" అతని వైపు చూడకుండానే అడిగేడు రామారావు.

"అదేచోటు, అదే రంగు కారు, అదే చెట్టుకి 'ఢి' కొని పచ్చడయింది సార్" రిపోర్టు ఇచ్చేడు వెంకటస్వామి.

ఉలిక్కిపడ్డాడు రామారావు. మూడునెలల్లో మూడు కార్లు. అన్నీ గులాబీ రంగు ఫియెట్లు.

"నీకెలా తెలిసింది?" కొంచెం ముందుకు వంగుతూ ఆందోళనగా అడిగేడు రామారావు.

"అరగంట క్రితం ఒక కారు ఆ చెట్టు ప్రక్కగా పోతూ ఈ ఏక్సిడెంటు అయిన కారును చూసి, అందులో ఉన్న వ్యక్తులు తమ కారు ఆపి అక్కడికి వెళ్ళారు. డ్రైవరు పక్కన కూర్చున్న వ్యక్తి మరుణించేడని తెలుసుకున్నారు. డ్రైవరు ఇంకా వూపిరి పీలుస్తున్నాడు. వాడిని తమ కారులో ఎక్కించుకొని ఇక్కడ హాస్పిటల్లో జాయిన్ చేశారు. డాక్టర్ మధుగారు హాస్పిటల్లో ఉన్నారు. పోలీస్‌స్టేషన్‌కి అతనే కబురు చేశారు సార్"

"నేను హాస్పిటల్‌కి వెళ్ళి ఏక్సిడెంట్ జరిగిన చోటుకి వస్తాను. నీవు, కానిస్టేబుల్ అప్పలస్వామి ఆ కారు దగ్గర ఉండండి. గోపిని హాస్పిటల్‌కు రమ్మని కబురు చేయి"

రామారావు హాస్పిటల్ చేరేసరికి డాక్టర్ మధు డ్రైవర్‌ని ట్రీట్ చేసి బయటికి వస్తున్నాడు.

"హలో, డాక్టర్ మధూ! డ్రైవర్ బతుకుతాడా?" రామారావు ఆత్రంగా ప్రశ్నించాడు.

"దెబ్బలేమీ గట్టిగా తగలలేదు. షాక్ తిని మూర్ఛపోయాడు. మరో రెండు నిముషాలలో తెలివి రావచ్చు" జవాబు ఇచ్చాడు డాక్టర్.

"థాంక్‌గాడ్!" ఏదో సాధించినట్లు అన్నాడు రామారావు.

ఐదు నిముషాల తరవాత డ్రైవర్ కళ్ళు తెరిచాడు. భయంగా చుట్టూ చూశాడు. మెల్లగా లేచి కూర్చున్నాడు.

రామారావు డ్రైవరుని సమీపించి అతని వీపు మీద వ్రాస్తూ—"ఎలా జరిగింది ఏక్సిడెంట్" అడిగేడు.

మెల్లగా వణుకుతూన్న గొంతుతో చెప్పసాగాడు డ్రైవరు.

"సార్! రోడ్డు నిర్మానుష్యంగా ఉంది. 80 కిలోమీటర్ల స్పీడ్‌తో ఫ్లాట్ రోడ్డు మీదికి వచ్చింది

జీసస్

లోకములోని చీకటులన్ని
చీలిపోవుచుండె
అపూర్వ కాంతి రేఖలు
నలువైపులా నిండె !
అప్పుడే తూర్పు
తెల్లవారుచుండె
ప్రకృతిలో మార్పు
కనవచ్చుచుండె
పశువుల శాలలో
శిశు వొక డుద్భవించె
విశ్వ మంతటిని ఒక
దివ్య శక్తి ఆవరించె !
తరుణ భానుని అరుణ
కిరణాల కాంతిలో
ఏసు ప్రభు దర
హాస ప్రభలు ఈ
పుడమిని చుంబించె
బీడుపడిన అవని
గుండెలలో పీయూషం
కురిపించె!

దైన్యమును బాపి నా
చైతన్యమూర్తి
సీలు నెక్కినగాని
చిరునవ్వును చిందించిన
అహింసా చక్రవర్తి !!

— టి. గౌరీశంకర్

కారు. కొండ ఎక్కుతున్న కొలది స్పీడ్ తగ్గసాగింది పూర్తిగా కొండ ఎక్కి ఇటువైపు దిగుతున్న ప్పుడు తిరిగి స్పీడ్ ఎక్కువైంది. ఎడమవైపు మలుపు వచ్చింది. ఎవ్వరూ రోడ్డు మీద లేనందున మరి బ్రేక్సుమీదికి కాలు పోనీయలేదు. మర్రిచెట్టు ఇంకా పది గజాలుండనగా ఒక అడ మనిషి—తెల్ల చీర, జాకట్టు లేదు — విరపోసుకున్న జుట్టు, కుడిచేతికి తెల్లని బేండేజు, ఎడమవైపు పొదలలో మండి తటాలున రోడ్డు మధ్యకు వచ్చింది. ఆమెని తప్పించుకుందామని కారుని కుడివైపుకి తిప్పాను. అంతే మరేమి అయింది తెలియలేదు సార్'' అని ముగించేడు.

రామారావు ఒళ్ళు ఒక్కసారిగా చల్లబడి వణక వారంభించింది. ఎప్పుడూ భయపడని రామారావు అలా కొయ్యబారిపోయాడు. కొంతసేపటి తరవాత తేరుకున్నాడు. ఆలోచనలు గతంలోకి వెళ్ళి పోయినాయి.

శేఖర్ కళ్ళికోట విడిచిపెట్టి నెల పదిహేను రోజులు కావస్తుంది. ప్రొద్దుట కాఫీ తాగి వీధి అరుగుమీద కూర్చుని పేపరు చదువుతున్నాడు. వార్తల చదువుతూ టక్కున ఆగిపోయాడు. తిరిగి చదవడం ప్రారంభించాడు.

రామారావు పేపరు మరొకసారి చదివి సిగరెట్టు వెలిగించాడు. ఇంతలో పోలీసు వెంకటస్వామి పరుగున వచ్చి.

''సార్! చిలక సరస్సులో ఒక శవం తేలుతుంటే జాలరులు ఒడ్డుకి చేర్చారు. మీరు వెంటనే రావాలి సార్''

రామారావు అక్కడికి వెళ్ళేసరికి ఒక పాతిక మంది శవంచుట్టూ గుమికూడి ఉన్నారు. రామారావుని చూస్తూనే దారి ఇచ్చారు. రామారావు శవాన్ని చూస్తూనే ఆశ్చర్యపోయాడు. తెల్లచీర, జాకట్టు లేదు— విరపోసుకున్న జుట్టు — చేతికి తెల్లని బేండేజు.

శవాన్ని పోస్ట్‌మార్టమ్‌కి పంపించాడు.

డాక్టర్ మధు—''ఆత్మహత్య, ఆమె నెల తప్పిందని'' చెప్పాడు.

రామారావు గారూ! రామారావు గారూ! అని గట్టిగా కేక వేసి కుదిపితే గాని రామారావు ఈ లోకంలోకి రాలేదు.

మొహం అంతా చెమటలు కమ్మేశాయి. జేబులోంచి హేండ్ కర్చీఫు తీసి తుడుచుకున్నాడు. ఇటూ అటూ వెలతిగా చూశాడు.

''గోపీ! శేఖర్ కారు కళ్ళికోట తెచ్చాడన్నావు. కారు ఎటువంటిది.'' రామారావు వీరసంగా అడిగేడు.

'గులాబీ రంగు ఫియట్‌కారు సార్' గోపి జవాబు.

రామారావు శరీరం తిరిగి చల్లబడింది.

''డ్రైవర్! నీ వక్కడ కూర్చున్న వ్యక్తి ఎవరు?'' ఇంకా వీరసమైన గొంతుతో అడిగేడు.

''లెఫ్టినెంట్ శేఖర్ సార్''

రామారావు మొహం తిరిగి పడిపోయాడు.

ఇది జరిగిన తరవాత ఆ ప్రదేశంలో మరి నిటువంటి ఆక్సిడెంట్ జరగలేదు. *

ఇంటర్‌నేషనల్ మాడెల్

50 రవ్వలు. ఆటోమాటిక్ పిస్తోలు. 200 రవ్వలు మరియు తోలుకేసు ఉచితం. లైసెన్సు అక్కరలేదు.

దొంగల, వన్యమృగముల బారి నుంచి మిమ్ము రక్షించుకొనండి. ప్రయాణంలో ఉపయోగకరమైనది. కళ్ళు చెదరగొట్టే మంటను కక్కుతూ ఇది పెద్దధ్వని చేస్తుంది. బలిష్ఠమైన పరుకుతో ఆధునిక సాంకేతిక పద్ధతులతో తయారు చెయ్యబడింది.

వెల రు. 64—50. అదనపు రవ్వలు రు. 3/— లకు నూరు. పోస్టేజి 7/— అదనం.

CANON SALES - 201 CHHAPETI, ALIGARH 202001.

సకాలంలో చెల్లింపు

పన్నులు సకాలంలో చెల్లిసే

★ వడ్డీ, జరిమానా పడవు

★ ఆదుర్దా, ఆందోళన ఉండవు

★ అది మంచి పౌరుల లక్షణం

★ దేశ నిర్మాణం కోసం సాధన సంపత్తుల సమీకరణ వీలవుతుంది.

పన్నులు చెల్లించే దుకు ఆఖరుతేదీ ఉంది. అయినా ఆఖరుతేదీ కోసం చూడటమెందుకు? ఆలస్యము అపరాధము కావచ్చు.

పన్నులు సరిగా చెల్లించండి :
దేశాన్ని శక్తివంతం చేయండి

జారీచేసినవారు :

డైరక్టర్ ఆఫ్ ఇన్స్పెక్షన్
రిసర్చ్, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లికేషన్
ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్
న్యూఢిల్లీ - 110 001

davp 79|323